క్లుప్తంగా

ఘనంగా ఎస్పీ జన్మదిన వేడుకలు



ప్రభుత్వాస్పత్రిలో పండ్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

జూలూరుపాడు: కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జన్మదిన వేడుకలు జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి ఎస్పీ పుట్టినరోజు వేడుక నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వెంకటేశ్వర్లు, జేపీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు ఇడుపుల రాజు, మోదుగు రామకృష్ణ, కళ్లోజి దినేష్, నారపోగు నరసింహారావు, సాయి ఎక్సలెంట్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

పాల్వంచరూరల్: స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పార్ట్ టైమ్ లెక్చరర్ పోస్టులకు శుక్రవారం కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఝాన్సీరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు 1, ఇంగ్లిష్ 1, మ్యాథమేటిక్స్ 1, ఫిజిక్స్ 1, కంప్యూటర్ సైన్స్ 1, బోటనీ 1, మైక్రోబయాలజీ 1, సబ్జెక్టులు బోధించుటకు పార్ట్ టైమ్ ప్రాతిపదికన మహిళా లెక్చరర్ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పీజీలో 55శాతం మార్కులు, పీహెచ్‌డీ నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

ముత్యాలమ్మకు బోనాలు



ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులు

ఇల్లెందురూరల్: పోలారం గ్రామంలో గురువారం స్థానికులు ముత్యాలమ్మకు బోనమెత్తారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి ఇంటివద్దే అమ్మవారికి బోనం సిద్ధం చేశారు. తలపై బోనం పెట్టుకొని మేళతాళాలతో ప్రదర్శనగా ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ప్రదర్శనలో అమ్మవారు ఆవహించడంతో శివసత్తువుల నోటి నుంచి వచ్చే పలుకులను ప్రజలు ఆసక్తిగా ఆలకించారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రతీఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

యాష్ ట్యాంకర్ ఢీకొని దూడలు మృతి

పాల్వంచ: యాష్ ట్యాంకర్ ఢీ కొనడంతో దూడలు మృతి చెందాయి. స్థానికుల కథనం మేరకు... కేటీపీఎస్ నుంచి యాష్ రవాణా చేస్తున్న ట్యాంకర్ బుధవారం రాత్రి కేఎస్‌పీ రోడ్‌లో పలు ఆవుల మీదుగా దూసుకెళ్లింది. దీంతో రెండు దూడలు అక్కడికక్కడే మృతి చెందాయి. కొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



తండ్రికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కూతురు

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామంలో కూతురు తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు... లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామానికి చెందిన బోళ్ల వెంకటరెడ్డి బుధవారం మృతి చెందారు. ఇతనికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్ద కూతురు జానకి తండ్రి వెంకటరెడ్డికి తలకొరివి పెట్టి, అంత్రక్రియలు నిర్వహించారు.

ఈ సంఘటన గ్రామంలో అందరినీ కలచి వేసింది. వెంకట్‌రెడ్డి మృతి పట్ల పలువురు రాజకీయ పార్టీల నాయకులు గ్రామపెద్దలు సంతాపం తెలిపారు.

మా తుఝే సలాం..

78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను గురువారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు మరువొద్దని, స్వాతంత్య్ర భారతావని కోసం ఎంతోమంది ప్రాణాలర్పించారని, ఆ ఫలాలే మనం ఇప్పుడు పొందుతున్నామని, వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత భారత పౌరులపై ఉందన్నారు. పలుచోట్ల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: సింగరేణిలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న జీఎం జాన్ ఆనంద్



ఇల్లెందు: జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం, చైర్మన్ డీవీ



ఇల్లెందు: వందనం సమర్పిస్తున్న డీఎస్పీ చంద్రభాను



సూపర్‌బజార్(కొత్తగూడెం): సీపీఐ జిల్లా కార్యాలయంలో.. ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచరూరల్: సీతారామ ఎత్తిపోతల కార్యాలయంలో ఉపకలెక్టర్ కార్తీక్











← కొత్తగూడెంటౌన్: ప్రగతి మైదానంలో చిన్నారుల నృత్యాలు →



ఇల్లెందు: జాతీయ జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి



సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కార్యాలయంలో సింగరేణి డైరెక్టర్లు, అధికారులు



ఏరియా సెక్యూరిటీ కార్యాలయంలో.. వేడుకలకు హాజరైన సెక్యూరిటీ సిబ్బంది



సుజాతనగర్: తహసీల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శిరీష



పాల్వంచ: మున్సిపాలిటీ కార్యాలయంలో..



టీయూఈఈ యూనియన్ కార్యాలయంలో...



ఓసీ అసోసియేషన్ కార్యాలయంలో..



చుంచుపల్లి: కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో...



జిల్లా బీజేపీ కార్యాలయంలో...



జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో..



ప్రాథమిక పాఠశాలలో..



జాతీయ నాయకుల వేషధారణలో ఎక్సలెంట్ విద్యార్థులు



కొత్తగూడెంఅర్బన్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీఎస్పీ నాయకులు



జమాత్ జిల్లా కార్యాలయం ఎదుట...





పాల్వంచరూరల్: టెరిటోరియల్ డివిజన్ కార్యాలయంలో.., వర్తక సంఘం కార్యాలయంలో..



పెద్దమ్మగుడి వద్ద... ఈఓ రజనీకుమారి



టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో..



మసీదులో జాతీయ జండా ఎగురవేస్తున్న ముఫ్తీ యాకూబ్ సాహెబ్

కార్మికులకు జీఎం అభినందన

ఇల్లెందు: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఇల్లెందు సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను, అత్యధికంగా ఉత్పత్తి సాధించిన ఉద్యోగులను జీఎం జాన్‌ఆనంద్ ఘనంగా సత్కరించారు. సింగరేణి పాఠశాల మెరిట్ విద్యార్థులకు ప్రసంశా పత్రాలు అందజేశారు. గనులలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఉద్యోగులను అభినందించారు. అనంతరం కాంట్రాక్ట్ కార్మికులకు రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, ఎస్ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, అధికారుల సంఘం తరుపున నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జూలూరుపాడు: గురువారం వైరాలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు మండలానికి చెందిన పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు, రోకటి సురేష్, రాంశెట్టి రాంబాబు, లేళ్ల గోపాల్ రెడ్డి, పొన్నెకంటి సతీష్ కుమార్, సున్నా కృష్ణయ్య, వేల్పుల నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, యల్లంకి పుల్లయ్య, నర్వనేని పుల్లారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, ధరావత్ రాంబాబు, అల్లాడి లింగారావు, వందనపు సత్యనారాయణ, పాపిన్ని జనార్ధన్, ఎస్కే సుబానీ, బానోత్ నవీన్, రాంశెట్టి నరేందర్, జిడుగు రాఘవ, లకావత్ లచ్చు నాయక్, వాంకుడోత్ కిషన్, భూక్యా అమృ, అజ్మీర రాంబాబు, తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

వైద్యురాలి హత్యపై నిరసన

పాల్వంచ: కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిని హత్యాచారం చేసి హత్య చేయడాన్ని నిరసిస్తూ కేటీపీఎస్ మహిళా ఇంజనీర్లు, ఉద్యోగులు గురువారం కొవ్వొతుల ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైద్యురాలిపై ఇలాంటి సంఘటన జరగడం చాటా బాధాకరం అన్నారు.

దేశంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు వాటిని నివారించలేక పోతున్నాయని విమర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇంజనీర్లు కీర్తి, యాస్మిన్, పూర్ణిమ, ఆశ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న కేటీపీఎస్ మహిళా ఉద్యోగులు


వైద్యశిబిరం



శిబిరంలో వైద్యసిబ్బంది

జూలూరుపాడు: సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటన నేపథ్యంలో గురువారం స్థానిక ప్రభుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైరాలో జరిగిన సీఎం సభకు జిల్లా వ్యాప్తంగా వాహనాల్లో ప్రజలు, రైతులు వెళ్లే క్రమంలో ప్రమాదాలు గానీ, అస్వస్థతకు గురికావడం ఏమైనా జరిగితే వైద్యసేవలు అందించేందుకు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్యపరీక్షలు చేయడంతోపాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

'పది'లో ప్రోత్సాహక బహుమతి



నగదు అందజేస్తున్న హెచ్‌ఎం సుధాకర్

ఇల్లెందురూరల్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన కొమరారం హైస్కూల్ విద్యార్థి గుగులోత్ కళ్యాణ్‌ను గ్రామస్తులు అభినందించారు. గురువారం పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మాజీ సర్పంచ్ వాంకుడోత్ భీంజీ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వాంకుడోత్ రవి రూ.5,116 హెచ్‌ఎం సుధాకర్ ద్వారా అందజేశారు.

నాయకుల అరెస్టు గర్హనీయం

సింగరేణి(కొత్తగూడెం): జిల్లాకు నీళ్లు ఇవ్వాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని ఎస్‌కేఎం ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు కలిసి తమ సమస్యలు చెప్పటానికి వెళ్తుంటే పోలీసులు అక్రమంగా ప్రజాపంథా నాయకులు కల్లూరి కిషోర్, నిమ్మల రాంబాబులతో పాటు ఇతర పార్టీల నాయకులు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్, సీతాలక్ష్మిలను అరెస్ట్ చేయటం సరైంది కాదని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. గురువారం కొత్తగూడెంలోని జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్య్రం అంటూనే స్వతంత్రంగా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అరెస్ట్ చేయటం స్వేచ్ఛా స్వాతంత్య్రాలను హరించి వేయడమేనన్నారు. తక్షణమే అరెస్టయిన నాయకులు అన్నవరపు సత్యనారాయణ, రావి రాంబాబు, నాగేశ్వరరావులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బానోత్ ధర్మ, ఎస్‌కే యాకూబ్ షావలీ, పి.సతీష్, వెంకన్న, గోనెల రమేష్, ఎం.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

జూలూరుపాడు: సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను జూలూరుపాడు మండలానికి ఇవ్వాలని, సీఎం పర్యటన సందర్భంగా రైతు సంఘం నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత సాగు భూములను గోదావరి జలాలతో తడిపిన తరువాతే ఇతర ప్రాంతాలకు తరలించాలని, లేదంటే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాస్తారోకోతో ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న జూలూరుపాడు ఎస్‌ఐ రాణాప్రతాప్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సుజాతనగర్: సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన దృష్ట్యా స్థానిక పోలీసులు కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక నియోజకవర్గాలకు చెందిన 25 మంది బీఆర్‌ఎస్ నాయకులను గురువారం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన నాయకులు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు తగదని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. లక్కినేని సురేందర్, లావుడ్యా సత్యనారాయణ, మోరె భాస్కర్, అనుదీప్, రాజశేఖర్, రమణ తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

ఇల్లెందు: సీతారామా ప్రాజెక్టు నీటికి ఇల్లెందుకు తరలించాలని డిమాండ్ చేస్తూ ఎన్డీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తుండగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. గురువారం గోవింద్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, నందగిరి వెంకటేశ్వర్లు, తోడేటి నాగేశ్వరరావులను సీఐ బత్తుల సత్యనారాయణ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అకారణంగా అరెస్టు చేశారని ఎన్డీ నాయకులు ఆరోపించారు. ఎన్డీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

పాల్వంచ: ప్రజా సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు వెళ్తున్న పలువురు నాయకులను గురువారం పాల్వంచ పోలీసులు అరెస్ట్ చేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబులను ములకలపల్లి మండలం పూసుగూడెం పరిధిలో ఎస్‌ఐ సుమన్ అరెస్ట్ చేసి పాల్వంచ స్టేషన్‌కు తీసుకొచ్చారు.



ఇల్లెందు: ఎన్డీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు